**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : 27.7.2017**

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

ముద్రగడ పద్మనాభం పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని యావత్తూ పోలీసు రాజ్యంగా మార్చివేసి నిర్బంధం తీవ్రతరం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండిస్తుంది.

తూర్పుగోదావరిలో వేలాదిమంది బలగాలను దింపి ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. రాష్ట్రం అంతటా నిరవధికంగా 144 సెక్షన్, 30 సెక్షన్ విధించి ఎమర్జెన్సీని తలపిస్తోంది. పాదయాత్రకు మద్దతునిస్తే పోలీసు కేసులు తప్పవని డిజిపితో సహా జిల్లాల పోలీసు అధికారులు బెదిరించడం, అరెస్టులు చేయడం, నోటీసులు ఇవ్వడం పౌరుల ప్రాధమిక హక్కుల ఉల్లంఘనే. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఒక తరగతి ప్రజలు సమస్యలు లేవనెత్తినప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. లేదా చర్చల ద్వారా పరిష్కరించాలి. బాధ్యత ప్రభుత్వానిదే. కానీ ప్రతి దానికి అనుమతి నిరాకరించి గృహ నిర్బంధాలకు, ముందస్తు అరెస్టులకు, బైండోవర్ కేసులకు పూనుకుని ప్రభుత్వం వాతావరణాన్ని ఉద్రిక్తం చేస్తోంది.

వెంటనే అన్ని నిర్బంధ చర్యలనూ నిలిపి వేయాలి. పోలీసు బలగాలను ఉపసంహరించాలి. చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి